بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 19.05.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యము, జమాఅత్ ప్రపంచవ్యాప్త అభివృద్ధిని సూచిస్తున్న పలు విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.05.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

జమాఅత్ మీద అల్లాహ్ తఆలా శుభములు క్రమేణ పెరుగుతుండడంను ప్రస్తావిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇంత వరకు నిరాకరణ, తిరస్కరణతో పాటు మన వ్యతిరేకులు రాత్రింబవళ్లు ప్రయత్నించినను ఈ జమాఅత్ పెరుగుతూ పోవడం వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా గొప్ప మహిమ మాత్రమే. ఇందులో గల వివేకమేమిటో మీకు తెలుసా? ఇందులో గల వివేకమేమనగా వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఎవరినైతే పంపుతాడో, అతడు నిజంగానే అల్లాహ్ తఆలా తరపున అయినచో రోజు రోజుకు ప్రగతి చెందుతాడు, అతని సంస్థ ప్రతి దినము మరింత అలంకరణ కలిగించుకొనును. అతని వ్యతిరేకులు, తిరస్కృతులు ఎంతో నిరాశతో మరణింతురు. దేవుడు పంపదలచిన వానిని ఎవరు నివారించలేరు. ఎందుకనగా వారి ప్రయత్నములతో ఆ సంస్థ నిలిచిపోయినచో నిలువరించువాడు దేవునిపై విజయము సాధించినట్లగును. కాని దేవునిపై ఎవరు విజయము సాధించలేరు.

వారి అలైహిస్సలాం ఈ మాటలు పూర్తి అగుతున్నట్లు మనము ప్రతి రోజు చూస్తూనే ఉన్నాము. శత్రువు వ్యక్తిగతంగాను సంయుక్తంగాను ప్రయత్నములు చేశారు. కాని నేను నీ ప్రచారమును ప్రపంచ నలు మూలల వరకు వ్యాపింపజేస్తాను, నేను నీ వినమ్రులు, హృదయపూర్వక అభిమానుల పక్షమును పెంచుతానని అల్లాహ్ తఆలా హుజూర్ అలైహిస్సలాంతో వాగ్దానము చేసెను. ఈ వాగ్దానము మేరకు జమాఅత్ పెరుగుతున్నట్లు మనము చూస్తున్నాము. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం జమాఅత్‌ను మేము మా నోటి శ్వాసలతో అంతమొందిస్తామని ఈ నామమాత్రపు ఉలమాలు (పండితులు), విరోధులు భావిస్తున్నారు. కాని వారు అల్లాహ్ తఆలాను ఎదురిస్తున్నారని వారికి తెలియదు. అల్లాహ్ తఆలాకు పోటీగా నిలిచినప్పుడు తమ వినాశనమే ఎదురగునని, అల్లాహ్ తఆలా తన దాసునికి సహకరాము, సహాయము అందిస్తాడని వారికి తెలియదు.

అల్లాహ్ తఆలా సహాయ, సహకార, బలపర్చు దృశ్యములను మనము ప్రపంచములోని సుదూర దేశములలో కూడ తిలకిస్తున్నాము. ఇటువంటి ప్రాంతములలో కొన్ని సార్లు మానవుడు ఏమి చేయలేక పోతాడు, చాలా కఠిన మార్గములు ఎదురవుతాయి. అప్పుడు కూడ అల్లాహ్ తఆలా తన సహాయ

దృశ్యములను చూపిస్తాడు. విరోధులు శతవిధాలా ప్రయత్నించినను వారు విఫలమైతారు. ప్రాణ, ధన నష్టములు కల్పించి జమాఅత్ సభ్యులను కొన్ని చోట్ల భయభ్రాంతులకు గురి చేయాలని భావిస్తారు. కాని ఈ విషయములు జమాఅత్ సభ్యుల విశ్వాసమును పెంచుతాయి.

ప్రపంచములో అల్లాహ్ తఆలా సహాయ సంఘటనలు సంభవిస్తాయి. హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానములు ఎలా పూర్తి అవుతున్నాయో వాటన్నిటిని ప్రస్తావించుట అసాధ్యమే. కావున జమాఅత్ అభివృద్ధిని సూచించు పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును. హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యమును ప్రజల హృదయములలో అల్లాహ్ తఆలా ఎలా వేస్తున్నాడో అవగతమగును.

కొందరు అల్ప అవగాహన వలన వ్యతిరేకిస్తారు. కాని వాస్తవము తెలిసినప్పుడు అంగీకరిస్తారు కూడ. ఇటువంటి ఒక సంఘటన కాంగో కన్షాసా అమీర్ గారిట్లు వ్రాశారు. అక్కడ ఒక గ్రామములో మన ముఅల్లిమ్ గారు ప్రచారము చేస్తున్నప్పుడు స్థానిక ఇమామ్‌తో ఈసా మరణము మొదలగు అంశముల గురించి సంభాషించారు. ఆ అహ్మదియేతరులైన ఇమామ్ ఈ అంశమును అనగా ఈసా బ్రతికే ఉన్నారనే విశ్వాసములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము, అమర్యాద అగునని అర్థము చేసుకున్నప్పుడు వెంటనే సత్యమును అంగీకరించిరి. తదనంతరం ఇమామ్ మహ్దీ అవతరణ విషయము కూడ వారికి అర్థమైనది. కావున వారు తమ కటుంబములోని ఆరుగురు సభ్యులు, 21 మంది అనుయాయులతో కలిసి అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించారు.

కొన్ని చోట్ల అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు అల్లాహ్ తఆలా స్వయంగా వాతావరణమును సిద్ధము చేస్తాడు. గనీకనాకరీ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామములో ప్రచారము అందించగా ఆ గ్రామములోని అందరికంటే పెద్ద వ్యక్తి ఇట్లనెను. నేను నా దాద (తాత) గారితో “మహ్దీ” అనే పదమును చాలా సార్లు విన్నాను. కాని దీని వివరములు తెలియవు. నేడు మీరు దాని వివరములు మంచిగా తెలిపారు. కావున నేను అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నాను. అనంతరం అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని వారు గ్రామస్తులకు చెప్పిరి. ఫలితంగా ఇమామ్‌తో పాటు చాలా మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.

ఇదే విధంగా గేంబియా ముబల్లిఘ్ ఇంచార్జ్ వ్రాశారు. అక్కడి ఒక గ్రామములో ప్రచార బృందము చేరినప్పుడు ఇతర విషయములతో పాటు వారు బైఅత్ పది నిబంధనలను కూడ చదివి వినిపించారు. ఈ నిబంధనలను విని ఇవే నిజమైన ఇస్లాం విషయములని ఆ గ్రామ బుద్ధిమంతులు అర్థము చేసుకున్నారు. ఇస్లాంలోని ఈ అందమైన బోధనను మేము మొదటిసారి విన్నామని ఆ గ్రామస్తులు అంగీకరించారు. ప్రశ్నోత్తరాల సుదీర్ఘ సమావేశము తర్వాత సుమారు రెండు వందల మంది అహ్మదియ్యత్‌లో ప్రవేశించారు.

ఆఫ్రీకాలోని ఒక దేశములో మన ముబల్లిఘ్ గారిని కొందరు వ్యక్తులు సంప్రదించి, ఇట్లనిరి. మీరు మా ప్రాంతములో ప్రచారము చేయండి. ఎందుకనగా మీరు పిల్లల కొరకు పవిత్ర ఖుర్ఆన్ నేర్పించుటకు ఏర్పాట్లు చేస్తారని మేము విన్నాము. మరుసటి రోజు మా బృందము అక్కడికి చేరుకొనెను. తర్వాత ఒక ప్రశ్నోత్తరాల సమావేశము జరిగినది. ఫలితంగా అక్కడ ఒక పెద్ద సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు గ్రామ పిల్లలందరిని మా సమక్షములో నిలబెట్టి,

ఇట్లనిరి. వీరు జమాఅత్ పిల్లలు, వీరి కొరకు పవిత్ర ఖుర్ఆన్ నేర్పించుటకు ఏర్పాట్లు చేయండి. కావున పవిత్ర ఖుర్ఆన్ నేర్పించుటకు ఇద్దరు అబ్బాయిలను ఎన్నుకొన్నారు. వారు తిరిగి వచ్చి తమ ప్రాంతములోని ఇతర పిల్లలకు పవిత్ర ఖుర్ఆన్ బోధించాలనే ఉద్దేశముతో ఇలా చేసిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్‌లో మనము పవిత్ర ఖుర్ఆన్ పఠించడమే కాక వినడమునకు కూడ ఆంక్షలు విధించారు. ఒక అహ్మది పవిత్ర ఖుర్ఆన్‌ను ఎందుకు వింటున్నాడని అతనిపై వాజ్యము మోపబడెను. ఈ నామమాత్రపు ఉలమాల నిర్వాకం ఇట్లుండగా మరో వైపు ఇతరులు పవిత్ర ఖుర్ఆన్ నేర్పించాలని తమ పిల్లలను అహ్మదీయులకు అప్పగిస్తున్నారు. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్ సరియైన అవగాహన జమాఅత్‌నకు మాత్రమే గలదు.

చాడ్ అను ఆఫ్రికా దేశములోని రాజధానిలో మన మొదటి మస్జిద్ నిర్మించబడగా అసూయపడుతున్న వ్యక్తులు తీవ్రమైన వ్యతిరేకతను ప్రారంభించారు. జమాఅత్‌నకు వ్యతిరేకంగా అక్కడి ఇస్లామీయ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేసిరి. వారిట్లు సమాధానమిచ్చిరి. ప్రార్థన చేయుట అహ్మదీయుల హక్కు. మేము వారి మస్జిద్‌ను ఎలా మూయించగలము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అక్కడి ఇస్లామీయ కౌన్సిల్‌కు కనీసం తెలివి తేటలు గలవు, న్యాయమును ఆశిస్తున్నారు. పాకిస్తాన్‌లో న్యాయమూర్తులు కూడ అహ్మదియ్యా జమాఅత్‌కు వ్యతిరేకంగా ఆగ్రహము, కోపము కలిగి వున్నారు. తమ మస్జిదులలో ప్రార్థన చేయుటకు, తమ ప్రార్థణాలయమును మస్జిద్ అని పలికే స్వతంత్రత లేదు.

ఏదిఏమైనప్పటికి ఇస్లామీయ కౌన్సిల్ ఈర్ష్యకులతో ఇట్లనెను. ఒక వేళ మీకు శాంతి భద్రతల భయమున్నచో పోలీసుల వద్ద ఫిర్యాదు చేయండి. పోలీసల వద్ద ఫిర్యాదు చేయబడెను. కావున పోలీసులు పూర్తిగా పరిశోధించారు, మస్జిద్ నిర్మాణ అనుమతి పత్రము, జమాఅత్ రిజిస్ట్రేషన్ పత్రములను పరిశీలించిరి. ఆ ప్రాంత ఛీఫ్‌ను కూడ వివరాలు అగిడిరి, మస్జిద్‌ను పూర్తిగా పరిశీలించిరి, అనంతరం అహ్మదియ్యా జమాఅత్ ఏదో క్రొత్త ధర్మము కాదు, ఇది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము ఏ మాత్రము కాదని ఒక నిర్ణయానికి వచ్చిరి.

ఎవరికి అల్లాహ్ తఆలా సన్మార్గము ఇవ్వదలచెనో అతని సన్మార్గము కొరకు విచిత్ర పద్ధతులను ఎన్నుకుంటాడు. ఆఫ్రీకాలో సావుతోమె అనే ఒక ప్రాంతము గలదు. అక్కడి ముబల్లిఘ్ ఇంచార్జి ఇట్లు వ్రాశారు. సావుతోమెలో ఒక పర్యాటకుడు మరాకిష్ నుండి వచ్చెను. అతడు అక్కడ మన మస్జిద్‌లో అనుకోకుండా జుమా నమాజ్ చదివెను. అతడు అక్కడ "సిర్రుల్ ఖిలాఫ", "మజ్‌హబ్ కె నామ్ పర్ ఖూన్" అను పుస్తకములను అరబి భాషలో చదివెను. ఎమ్.టి.ఏ. అల్‌అరబియ్యాహ్‌లోని కొన్ని ప్రసారాలను చూచెను. ప్రపంచ బైఅత్ రికార్డింగ్ చూశారు. అనంతరం కొంత కాలము తర్వాత రెండవసారి వచ్చి బైఅత్ పత్రము అడిగి, తక్షణమే బైఅత్ పత్రమును పూరించెను. మన ముబల్లిఘ్ గారిట్లనిరి. కొంత కాలము వరకు ఆలోచించండి, దుఆ చేసిన అనంతరం బైఅత్ చేయండి. కాని అతడిట్లు సమాధానమిచ్చెను. నేను రాత్రంతా దుఆలు చేశాను, ఇమామ్ బైఅత్ చేయకుండానే నేను మరణించినచో నా మరణము మూర్ఖత్వ మరణమగును. కావున అతడు సత్వరమే బైఅత్ చేసెను. హుజూర్ ఇట్లనిరి. మరాకిష్‌లో అహ్మదీయులు ఉన్నారు, జమాఅత్ ఉన్నది, కాని అతనికి జమాఅత్ గురించి పరిచయం కాలేదు.

అతనిని అల్లాహ్ తఆలా ఆఫ్రీకాలోని ఎంతో దూరములో ఉన్న మరొక దేశమునకు పంపించెను. అక్కడికి చేరుకున్న తర్వాత అతని సన్మార్గమునకు ఏర్పాట్లు చేసెను.

మధ్య ఆఫ్రీకాలోని ఒక వ్యక్తి జమాఅత్ గురించి తెలుసుకున్నప్పుడు బైఅత్ పత్రము పూరిస్తుండెను. అతని కండ్ల నుండి కన్నీరు ప్రవహించసాగెను. అడిగినప్పుడు ఇట్లనిరి. జమాఅత్ వ్యతిరేకుల నుండి జమాఅత్ గురించి నేను చాలా విన్నాను. కాని ఈ బైఅత్ పత్రము, దీనిలో ఉన్న పది నిబంధనలను చదివిన తర్వాత నాకు నా గత జీవితము పట్ల ద్వేషము కలుగుతుంది. అహ్మదియ్యా జమాఅత్ ఒక నిజమైన, ఖచ్చితమైన జమాఅత్ అని నేను తెలుసుకున్నాను.

హుజూరె అన్వర్ ఆయిరికోస్ట్, బెలీజ్, ఉజ్బెకిస్తాన్, గయానా మొదలగు దేశములలో అహ్మదియ్యత్ ను స్వీకరించిన అనేక విశ్వాసభరిత సంఘటనలను ప్రవేశపెట్టిన తర్వాత ఇట్లనిరి. నేను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానములు పూర్తి అయినట్లు సూచించు ఈ పలు సంఘటనలను ప్రవేశపెట్టాను. ఇటువంటి అనేక సంఘటనలున్నాయి. వ్యతిరేకులు తమ వంతుగా అనేక ప్రయత్నములు చేస్తున్నారు. కాని మరో వైపు అల్లాహ్ తఆలా ప్రపంచములోని ప్రతి దేశములో జమాఅత్ అభివృద్ధికి క్రొత్త క్రొత్త మార్గములను తెరుస్తున్నాడు. ఈ విషయము వలన మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపడంతో పాటు తమ స్థితులను కూడ పరిశీలిస్తుండవలెను. తమ విశ్వాసములను దృఢపరచుకోవలెను.

కష్టములు వస్తాయని, చివరికి అల్లాహ్ తఆలా స్థాపించిన జమాఅత్‌కే విజయము లభిస్తుందని, ఇందుకే తమ విశ్వాసములను బలహీన పడనివ్వకూడదని తమ సంతాన హృదయులలో కూడ గట్టిగా ఆలోచన కలిగించవలెను. క్రొత్తగా చేరిన వారికి, పాత అహ్మదీయులకు కూడ అల్లాహ్ తఆలా స్థిరత్వము ప్రసాదించుగాక! విశ్వాసము, నమ్మకములో మరింత ప్రగతి చెందుదురుగాక! ఆమీన్.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ నలుగురు మృతుల సద్గుణములను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. (1) పర్వీన్ అఖ్తర్ భర్త గులాం ఖాదిర్ సియల్కోట్ గారు 90 సం॥ల వయసులో మృతి చెందారు. వీరి ఒక కుమారుడు ఆరిఫ్ మహ్మూద్ గారు బేనిన్‌లో ముబల్లిఘ్‌గా ఉన్నారు. ప్రచార మైదానములో సేవలందిస్తున్నందున తమ తల్లి అంత్యక్రియ ప్రార్థనలో పాల్గొనలేక పోయారు. (2) ముమ్తాజ్ వసీమ్ భర్త చౌద్రి వసీమ్ అహ్మద్ నాసిర్ ఆఫ్ ఘట్‌యాలియాం. వీరి ఇద్దరు కుమారులు జీవిత సమర్పితులు. ఒక కుమారుడు జింబాబ్వేలో ముబల్లిఘ్ సిల్సిలహ్‌గా ఉన్నారు. (3) బ్రిగేడియర్ మునవ్వర్ అహ్మద్ రానా గారు జనరల్ కార్యదర్శి రావల్పిండి. (4) గ్రూప్ కెప్టెన్ విశ్రాంత షకూర్ మలిక్ గారు మాజీ నాయిబ్ అమీర్ అహ్మదియ్యాహ్ జమాఅత్ రావల్పిండి. అల్లాహ్ తఆలా ఈ మృతులందరిని క్షమించి, కరుణించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*